# ADIP ASSESSMENT CAMP Telegana

## மாற்றுத்திறனாளிகளுக்கு மருத்துவ உபகரணங்கள் வழங்கல் (தெலுங்கானா)

### కృత్రిమ అవయవాలు పంపిణీకి 92 మంది దివ్యాంగుల గుర్తింపు

:కేంద్ర నిర్వాహకులు 11 వ వార్డ్ కౌన్సిల్ సభ్యులు ఎడెల్లి పర్శరాములు..

మే నెలలో అవయవాల పంపిణీ

గుర్తింపు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్,

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

ఉద్యమ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 :
స్థానిక మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల కృత్రిమఅవయవాల పంపిణీ కొరకు ఎంపిక ప్రక్రియ డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ గుగులోత్ సింధూర రవి ప్రారంభించడం జరిగింది. నిర్వాహకులు మరిపెడ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ ఏడెల్లి పర్శరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని దివ్యాంగులు కు అవసరమైన కృత్రిమ అవయవాలు అనగా యాక్సిడెంట్ లో గాని లేదా సాధారణంగా,గాని కాలు లేదా చేయి కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు తయారుచేసి ఇవ్వడంతో పాటు ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, చెవులు వినపడని వారికి వినికిడి యంత్రాలు మరియు కాలు ఎత్తుతగ్గులు ఉన్నవారికి అనువైన చెప్పులు మరియు బుద్ధి మాంద్యం ఉన్నవారికి చదువుకోవడానికి వారి లిపిలో కిట్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న వెల్ మేడ్ సంస్థ క్యాంపు కోఆర్డినేటర్ మాట్లాడుతూ మా సంస్థ నిరాదరణ గురవుతున్న దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది అన్నారు. సమాజంలో వారు చిన్న చూపు గురికాకుండా మామూలు జీవితాన్ని కొనసాగించాలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశము అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం ఈ యొక్క క్యాంపు ద్వారా 92 మంది దివ్యాంగులకు వచ్చేనెల అనగా మే నెలలో అవయవాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ
ఈ సందర్భంగా కార్యక్రమాన్ని డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మరియుజిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు చొరవతో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమానికి మాకు సహాయ సహకారాలు



అందించిన గుడిపూడి నవీన్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము అన్నారు ఈ కార్యక్రమం అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ సింధూర రవి మరియు కమిషనర్ ఈ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు లలిత వెంకటేశ్వర్లు, ప్రవంతి భద్రయ్య , సుజాత వెంకన్న, ఊడుగొండ శ్రీనివాస్ , బానోత్ కిషన్, విస్సారపు ప్రవంతి శ్రీపాల్ రెడ్డి, హాఫీరామ్, కౌసల్య గణేష్ కో ఆప్షన్ సభ్యులు సుకూర్, దేవరశెట్టి శ్రీలత లక్ష్మీనారాయణ, హెల్పేజ్ వెల్ మేడ్ గోపి మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ వీరన్న గారు ,దివ్యాంగులు గ్రామ పెద్దలు అంగన్వాడీ కార్యకర్తలు మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు